# SREE CHAITANYA COLLEGE OF ENGINEERING

**LMD COLONY KARIMNAGAR**

## CAREER DEVELOPMENT CENTRE

**TCS POOL CAMPUS DRIVE (02-03-15)**

# శ్రీచైతన్యలో టీసీఎస్ పూల్ క్యాంపస్

**తిమ్మాపూర్:** మండలంలోని శ్రీ చైతన్య ఇంజినీరింగ్ కళాశాలలో కేరియర్ డెవలప్‌మెంట్ సెంటర్ ఆధ్వర్యంలో సోమవారం టీసీఎస్ పూల్ క్యాంపస్ నిర్వహించనున్నట్లు కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ ముద్దసాని రమేష్‌రెడ్డి తెలిపారు. ఇది వరకే టీసీఎస్ వెబ్ సైట్‌లో రిజిస్టార్ చేసుకున్న విద్యార్థులు తమ హాల్‌టికెట్‌ని డౌన్‌లోడ్ చేసుకుని వెంట తీసుకురావాలని ప్రిన్సిపాల్ ఆర్‌వీఆర్‌కే చలం సూచించారు. రెండు షిఫ్టులలో నిర్వహించే పూల్ క్యాంపస్‌లో విద్యార్థులు హాల్ టిక్కెట్‌లో సూచించిన సమయానికి హాజరుకావాలని కేరియర్ డెవలప్‌మెంట్ ఇన్‌చార్జి డాక్టర్ వెంకటేశ్వర్లు తెలిపారు.

---

**Sakshi: 02-03-15**

# యంత్ర కళాశాలల్లో ప్రాంగణ నియామకాలు నేడు

**ఎల్.ఎం.డి.,న్యూస్‌టుడే:** తిమ్మాపూర్ మండలంలోని వాగేశ్వరి, శ్రీ చైతన్య యంత్ర కళాశాలల్లో సోమవారం టీసీఎస్, హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో ప్రాంగణ నియామకాలు నిర్వహిస్తున్నట్లు ఆయా కళాశాలల యాజమాన్యాలు పేర్కొన్నాయి. టీసీఎస్‌లో ఉద్యోగాల కోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు తమ ఒరిజినల్ ఐడీ కార్డులతో పాటు టీసీఎస్ వారు పంపిన హాల్‌టికెట్లను తమ వెంట తీసుకు రావాలని కోరారు. తొలత ఆన్‌లైన్ పరీక్ష ఉంటుందని పేర్కొన్నారు. విద్యార్థులు అవకాశాన్ని సద్వినియోగపరుచుకోవాలని కోరారు.

**EENADU: 02-03-15**